విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 19, మార్చి 2025

సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక నైపుణ్యమే కీలకం

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక నైపుణ్యమే కీలకమని ఎస్పీ పి.జగదీష్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని పోలీసు అధికారులకు 'సైబర్, ఇతర నేరాలలో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. హైదరాబాద్ నుండి వచ్చిన సైబర్ ఎక్స్పర్ట్ రామాంజినేయులచే సైబర్ నేరాల శోధనలో పాటించాల్సిన మెళకువలను వివరించారు. ఎస్పీ మాట్లాడుతూ... ప్రస్తుత పరిస్థితుల్లో అధిక సంఖ్యలో జరుగుతున్న సైబర్ మోసాలు అరికట్టేందుకు, కేసులు సులభతరంగా ఛేదించేందుకు సాంకేతిక నైపుణ్యంతోపాటు శోధన ఎంతో ముఖ్యన్నారు కేసు ఛేదనలో ప్రతీ అంశాన్ని కీలకంగా తీసుకోవాలని, నైపుణ్యాన్ని పెంపొందించుకుని ముస్ముందు పోలీసు శాఖకు సవాల్‌గా నిలిచే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయాలని సూచించారు. డీఎస్పీలు, సి.ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-కనేకల్ : కనేకల్ గ్రామంలోని ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఆర్మీ మల్లన్న కొత్తగా ఒక చలివేంద్ర కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నుండి గ్రామ ప్రజలు ఎంతో మంది ఇక్కడకు వస్తుంటారని ఈ ఎండవేడికి ప్రజలు ఒక ముద్ద అన్నం కన్నా ఒక గ్లాసు నీరు ఎంతో మేలని ఆలోచించి తన సొంత డబ్బులతో ఒక చిన్న చలివేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు దాత తెలిపారు.

మాతృ,శిశు మరణాలు అరికట్టాలి

విశాలాంధ్ర-అనంతపురం : ఫిబ్రవరిలో జిల్లాలో జరిగిన మాతృమరణాలు శిశు మరణాలపై మంగళవారం ఆ ప్రాంత వైద్యుడు సిబ్బందితో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ .బి దేవి అధ్యక్షతన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు కారణాలు తెలుసుకొని. మరోసారి అలాంటివి జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు . ఐసిడియస్. ప్రాజెక్టు వారు, గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ ఫుడ్ సంపృద్ధిగా అందించాలని సూచించారు. రక్త హీనత, గుండె సంబంధిత సమస్యలు, తక్కువ ఎత్తు,తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కువ వున్నా, బిడ్డ పెరుగుదల లేకపోయిన, హై రిస్క్ గర్భిణులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు.డిసి హెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డా.యుగంధర్, డా.పార్వతి, డా.శంకర్ నారాయణ పాల్గొన్నారు.

సామాజికవేత్తకు ఘన సత్కారం

విశాలాంధ్ర-యాడికి : సమాజానికి తమ వంతు సేవ చేయాలన్న తలంపు అభినందనీయమని పీపుల్స్ హ్యూమన్ రైట్స్ జిల్లా సెక్రెటరీ గుండా నారాయణస్వామి అన్నారు. ప్రపంచ సామాజిక సేవ దినోత్సవ సందర్భంగా యాడికి లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సామాజికవేత్త సేవకుడు జూటూరు అబ్దుల్ రజాక్‌ను పీపుల్స్ హ్యూమన్ రైట్స్ నేషనల్ ప్రెసిడెంట్ నాగేంద్ర ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు విశ్వనాథ్ సూచనలతో పీపుల్స్ హ్యూమన్ రైట్స్ సభ్యుల ఆధ్వర్యంలో మంగళవారం ఖాదీమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పీపుల్ సీమన్ రైట్స్ జాయింట్ సెక్రెటరీ కుండా లక్ష్మీనారాయణ, తాడిపత్రి నియోజకవర్గ ఉపాధ్య క్షుడు మార్కె మురళి, చింతా తిరుమలేష్ పాల్గొన్నారు.

23న చిరుధాన్యాలపై అవగాహన

విశాలాంధ్ర-ఉరవకొండ : ఈనెల 23న ఉరవకొండ పట్టణంలో షిరిడి సాయి దేవాలయం కళ్యాణమండపంలో నిర్వహిస్తున్న చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం అవగాహన కార్యక్రమానికి ప్రఖ్యాత స్వతంత్ర ఆహార ఆరోగ్య శాస్త్రవేత్త డాక్టర్ ఖాదర్ వలీ హాజరవుతున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను మంగళవారం స్థానిక గవి మఠం ప్రాంగణంలో మఠం ఉత్తరాధికారి కర్రీ బసవ రాజేంద్ర స్వామి చేతుల మీదుగా విడుదల చేశారు.

ప్రజాస్వామ్యాన్ని పటిష్ట పరచండి

విశాలాంధ్ర-శింగనమల : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం ఓటర్ నమోదు అధికారి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు, సవరణలు, గురించి చర్చించారు. సమావేశానికి తహసీల్దార్లు, ఎన్నికల ఉప తహసీల్దార్, ఎన్నికల సీనియర్ సహాయకులు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

నేటి నుంచి మొబైల్ ఆధార్ వారోత్సవాలు..

విశాలాంధ్ర-రాప్తాడు : మండలంలో నిర్దేశించిన వివిధ సచివాలయాల్లో నేటి నుంచి ఈనెల 28వ తేదీ వరకు మొబైల్ ఆధార్ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు రాప్తాడు ఎంపీడీఓ బి.విజయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సచివాలయాల పరిధిలో అన్ని పాఠశాలల్లో 0 నుండి 6 ఏళ్ల వయస్సు ఉన్న విద్యార్థులందరూ ఆధార్ నమోదు చేసుకునేలా చూడాలన్నారు. 2011 సంవత్సరం నుంచి 2016 మధ్యలో ఆధార్ తీసుకొనబడిన, కొత్తగా నమోదు అయిన వారు డాక్యుమెంట్స్ అప్డేట్ చేయించు కోవాలన్నారు. డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ కోసం సదరు సచివాలయంలో మహిళా సంరక్షణ కార్యదర్శి లేదా ఇంజినీరింగ్ అసిస్టెంట్ విధిగా పరిశీలించి సంతకం చేయాలన్నారు. ముందుగా గ్రామాల్లో దండోరా లేదా మైక్ ద్వారా ప్రచారం చేయాలన్నారు. 19, 20 తేదీల్లో ప్రసన్నా యపల్లి-2, బొమ్మేపర్తి, 21, 22తేదీల్లో ప్రసన్నాయపల్లి-1, గాండ్లపర్తి, 24, 25 తేదీల్లో గోళ్లపల్లి, ఎం.బండమీదపల్లి, 26, 28 తేదీల్లో మరూరు, గొందిరెడ్డిపల్లి సచివాలయాల్లో క్యాంపులు ఉంటాయని వెల్లడించారు.

కూటమి ప్రభుత్వం వాగ్దానాలను తక్షణమే అమలు చేయాలి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి నారాయణస్వామి

విశాలాంధ్ర-శింగనమల : కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముసుపు చేసిన వాగ్దానాలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కొరివిపల్లి, చిన్నమట్ల గొంది గ్రామ జనరల్ బాడీ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.నారాయణస్వామి సిపిఐ మండల కార్యదర్శి చిన్నప్ప యాదవ్, మధుయాదవ్, చేనేత మధులు హాజరయ్యారు. ఈ మహాసభల సందర్భంగా నారాయణస్వామి, డి.చిన్నప్ప యాదవ్‌లు మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాలైన రైతులకు అన్నదాత సుఖీభవ 20 వేలు పథకం, ప్రతివిద్యార్థికి సంవత్సరానికి రూ.15 వేల పథకం, ఉచిత గ్యాస్' సిలిండర్ల పథకం, ప్రతి మహిళకు నెలకు 1500, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగభృతి నెలకు రూ.3 వేలపై దృష్టి సారించాలన్నారు. పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమ య్యాయని, ఈరోజు పత్తి ధరల పతనం, పప్పు శనగ ధరల పరిస్థితి కూడా అంతంత మాత్రమేనని, పంటలు సాగు చేసేటప్పుడు, రైతులు విత్తనాలు కొనేటప్పుడు మాత్రం అధిక రేట్లు పెట్టి కొనాలని, అమ్మేటప్పుడు మాత్రం చాలా అధ్వానంగా ధరలు పడిపోతున్నాయని, ఉద్యాన రైతుల పరిస్థితి అదే విధంగా ఉందన్నారు. ఖరీఫ్లో రైతులు నష్టపోయారని, రబీలో కూడా నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని పంటలు కూడా రైతుల ఆశించే స్థాయిలో దిగుబడి రాక అప్పులపాలై చాలామంది కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నా రన్నారు, ఉపాధి హామీ పథకం దుర్వినియోగమవుతున్న, ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోతలు పెట్టడం దారుణం అన్నారు. చిన్నమట్ల గొంది నూతన కమిటీకార్యదర్శి, గంగాధర,సహాయ కార్యదర్శి వెంకటరాముడు, కొరివిపల్లిగ్రామనూతనకమిటీ శాఖా కార్యధర్శి రామాంజినేయులు, సహాయ కార్యధర్శి నారాయణస్వామి, నారా యణమ్మను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నారప్ప, ఓబుళపతి, ప్రభాకర, నాగన్న, బయన్న, పెద్దక్క కుళ్లాయమ్మ, భయమ్మ, సునీత, లక్ష్మిదేవి, సూర్యనారాయణ, లక్ష్మయ్య, పెద్దక్క కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

300 సీసీ కెమెరాలు అందించిన హుండాయ్ మోబిస్

విశాలాంధ్ర-ఆత్మకూరు : మొబిస్ ఇండియా మాడ్యుల్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ రూ.33 లక్షల విలువ చేసే 300 అత్యాధునాతన సోలార్ బేస్డ్ సి.సి.కెమేరాలను మంగళవారం ఆత్మకూరు సర్కిల్‌కు అందజేసింది. కమ్యునిటీ సోషల్ రెస్పాన్సి బులిటీలో భాగంగా స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి సీసీ కెమెరా లను అందించిన హుండాయ్ మొబీస్ కంపెనీ ప్రతినిధులకు ఎస్పీ జగదీష్ జ్ఞాపికలు అందజేసి సన్మానించారు. ఆత్మకూరు, ఇటుకలపల్లి పోలీసు స్టేషన్ల పరిధిల్లోని అన్ని గ్రామాల్లో ఈ సిసి కెమెరాలు ఏర్పాటుచేస్తామని ఎస్పీ వెల్లడించారు. నేరాల నియంత్రణ, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతిభద్రతల పరిరక్షణల కోసం ప్రతీ ప్రాంతంలో సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం, డిజిపి హరీష్ కుమార్ గుప్తా చర్యలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా రాష్ట్రంలో ఒక లక్ష సీసీ కెమేరాల ఏర్పాటు లక్ష్యం కాగా, జిల్లాకు 3,500 సి.సి కెమేరాల ఏర్పాటు లక్ష్యంగా ఇచ్చారన్నారు. ఇందులో 10 శాతం సిసికెమేరాలను హుండాయ్ మొబిస్ కంపెనీ వారు అందజేయడం ముదావహమన్నారు.

వాల్మీకి బోయలను ఎస్టీల్లో తక్షణమే చేర్చండి

ప్రభుత్వ విప్ కాలవ ఆధ్వర్యంలో సీఎంను కలిసిన ప్రజాప్రతినిధుల బృందం

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు చెందిన వాల్మీకి, బోయలను షెడ్యూల్ తెగల్లో చేర్చాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు వాల్మీకి సామాజికవర్గ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల బృందం విన్నవించింది. భావితరాల భవిషత్‌ను దృష్టిలో ఉంచుకొని కేంద్రానికి త్వరగా సానుకూల నివేదిక అందించాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేలు గుమ్మనూరు జయరాం, పార్థసారథి, ఎమ్మెల్సీ బీటీ నాయుడులు మంగళవారం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబరులో ఆయనకు వినతిపత్రం సమర్పించారు. వాల్మీకి, బోయలు సామాజికంగా, ఆర్థికంగా చాలా వెనుకపడ్డారని ఎన్డీయే కూటమి బలపర్చుతున్న ప్రభుత్వమే కేంద్రంలోనూ అధికారంలో ఉన్నందున మీ మీదే సామాజికవర్గ ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని చంద్రబాబుకు వివరించారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలోనే ప్రొఫెసర్ సత్యపాల్ ఆధ్వర్యంలో ఏకసభ్య కమిటీని నియమించారని వివరించారు. సదరు కమిటీ సిఫార్సు మేరకు 2017లో కేంద్రానికి సానుకూల నివేదిక పంపిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ నివేదికలో ప్రత్యేకంగా ఆరు అంశాలపై మాత్రం వివరణ కోరుతూ కేంద్ర జనగణన విభాగం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ రాష్ట్రానికి లేఖ పంపారని పేర్కొన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం కేవలం రాయలసీమ ప్రాంతానికి చెందిన బోయ, వాల్మీకులనే ఎస్టీ జాబితాలో చేర్చాలని నివేదించడంతో ప్రాంతాల మధ్య గొడవలు సృష్టించి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూశారన్నారు. పొరుగు రాష్ట్రమైన కర్ణాటకలో వాల్మీకి, బోయలను ఎస్టీలుగా గుర్తించారని పేర్కొన్నారు, మరోసారి పునరుద్ధరణ నివేదిక కేంద్రానికి పంపాలని అభ్యర్థించారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికై 28న చలో ఢిల్లీ

కార్యక్రమాన్ని జయప్రదం చేయండి
ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం: రాష్ట్రంలో నిర్వీర్యం అయిన ఏపీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్దరణ చేసి సంక్షేమ బోర్డుకు నిధులు ఏర్పాటు చేయాలని, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని,పెండింగ్లో ఉన్న క్లైమ్‌లు పరిష్కరించడంతో పాటు పెన్షన్ పథకాన్ని రూ. 10 వేలు తప్పనిసరిగా అమలు చేయాలని తదితర సమస్యలపై 28న ఏఐటియుసి ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రద చేయాలని ఏఐటియూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికలు విడుదల చేస్తూ ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారం చేపట్టిన ఎన్డీయే ప్రభుత్వం దిన దినానికి కార్మికుల హక్కులను కాలరాస్తుందని రాజారెడ్డి విమర్శించారు. మార్చి 28నజంతర్ మంతర్ వద్ద జరగబోయే ధర్నా కార్యక్రమం, చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిన అవసరం కార్మికులపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భవన నిర్మాణ కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరి స్తూ చెప్పిన హామీలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చక పోవడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్.రాజేష్ గౌడ్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామకృష్ణ,భవన నిర్మాణ కార్మిక సంఘం ఉప ప్రధాన కార్యదర్శి ఈ.రామాంజనేయులు,ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, నగర అధ్యక్షులు జి.చిరంజీవి, జిల్లా ఉపాధ్యక్షులు గోగుల, శివ, శంకరయ్య, లక్ష్మన్న, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

నీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా స్పెషల్ డ్రైవ్

మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా..

విశాలాంధ్ర-గుత్తి : మున్సిపాలిటీ పరిధిలో వేసవి కాలంలో నీటి ఎద్దడి ఎదుర్కొకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా స్పెషల్ నీటి సరఫరా డ్రైవ్ ద్వారా ప్రతి సచివాలయ వార్డులలో నీటి సరఫరా ట్యాంకులు, పైపు లైనులు, పైపు లీకేజీ పనులు, స్పాట్ డెలివరీ ట్యాంకులను మంగళవారం కమిషనర్ బి.జబ్బార్ మియా డిఈఈ హేమచంద్రతో కలిసి పరివేక్షించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కార్యాలయం వద్ద గల వాటర్ పంప్ రూము వద్ద పర్యవేక్షణ చేసి సచివాలయ సిబ్బందికి, నీటి సరఫరా సిబ్బంది వారికి సూచనలుగా ప్రతి వార్డులో అమెనిటి సెక్రెటరీలు, వాటర్ సిబ్బంది వార్డులలో సందర్శన చేశారు. ఎప్పటికప్పుడు నీటి సమస్యలకు, నీటి సరఫరా సమస్యలకు గల కారణాలను ఎప్పటికప్పుడు ఆఫీసు దృష్టికి తెలియజేసి పరిష్కార చర్యలు చేపట్టుటకు సేవా భావంతో అందరూ సహకరించి నీటి సమస్య పరిష్కారానికి దోహదపడాలని సిబ్బందికి తెలియజేశారు.

విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి..

- ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్..

విశాలాంధ్ర-అనంతపురం : మీటర్ రీడర్లకు విద్యార్హత దృష్టిలో పెట్టుకొని విద్యుత్ శాఖలోనే ఉద్యోగాలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. విద్యుత్ మీటర్ రీడర్స్ సమస్యలు పరిష్కరించాలని మంగళ వారం ఏపీ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ఎస్ఈ కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఈఈ (ఆపరేషన్స్) రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ..విద్యుత్ శాఖను నమ్ముకొని మీటర్ రీడర్లు కొన్నేళ్లుగా పనిచేస్తుంటే స్మార్ట్ మీటర్లు పేరుతో రోడ్డున పడేయడం సరైందికాదన్నారు. పూర్తిగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే మీటర్ రీడర్ల విద్యార్హతను బట్టి విద్యుత్ శాఖలో ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. ఎస్క్రో అకౌంట్ ద్వారా రీడర్స్‌కు జీతాలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో విద్యుత్ కాంట్రాక్ట్ వర్కర్స్ నాయకులు రమాదేవి, విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, నాయకులు సలీం, ఆనంద్, విజయకుమార్, భాస్కర్, నవాజ్, కిషోర్, సోమశేఖర్, కళ్యాణ్, లక్ష్మినారాయణ, రమణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర- గుత్తి : విద్యుత్ మీటర్ రీడర్ల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మంగళవారం గుత్తి విద్యుత్ డీఈ కార్యాలయం వద్ద అనంతపురం జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని విద్యుత్ అధికారికి అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యవర్గ సభ్యుడు రంగ స్వామి, ఉపేంద్ర, మదన్మోహన్, కృష్ణ, శశి, మల్లికార్జున, గుత్తి లక్ష్మీనారాయణ, సుధీర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) 2023-24 మరియు 2024-25 విద్యా సంవత్సరమునకు సంబంధించి ప్రగతిని, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన ప్రమాణాలను, మౌలిక సదుపాయా లను, అభివృద్ధి తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించడా నికి అకాడమిక్ బృందం సభ్యులు కళాశాలను పరిశీలించారు. కమిషనర్ ఉన్నత విద్యాశాఖ మంగళగిరి విజయవాడ ద్వారా నియమింపబడిన అకాడమిక్ ఆడిట్ బృందం సభ్యులు డాక్టర్ బి క్రాంతి కుమార్ రసాయన శాస్త్ర అధ్యాపకులు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎమ్మిగనూరు, జే సైఖ్వాపర్వీన్, ఆంగ్ల అధ్యాప కురాలు కేఎస్ఎన్ ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) అనంతపురం, కళాశాలలోని అన్ని శాఖలను పరిశీలించారు. సంబంధిత అధ్యాపక బృందంతో చర్చించి వివిధ అంశాలపై తయారుచేసిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అధునాతన జిమ్ పరికరాలు, కంప్యూటర్ ల్యాబ్లు, డిజిటల్ క్లాస్ రూమ్స్, వర్చువల్ క్లాస్ రూమ్స్, సైన్స్ లాబరేటరీస్, లైబ్రరీ, తరగతి గదులు, విద్యార్థినుల కొరకు ఏర్పాటు చేయబడిన తాత్కాలిక వసతి సౌకర్యం వంటి మౌలిక సదుపాయాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఏర్పాటుచేసిన ఉచిత మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించి విద్యార్థులతో చర్చించి సంతోషాన్ని వ్యక్తం చేశారు. అన్ని అంశాలపై పూర్తిస్థాయి సమీక్ష చేసి కళాశాలకు 'ఏ' గ్రేట్‌ను ప్రకటించారు కళాశాల ప్రిన్సిపాల్ డా.లక్ష్మయ్య అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం..

విశాలాంధ్ర-గుంతకల్ : గుంతకల్లు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో మంగళవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. గుంతకల్, గుత్తి, పామిడి ఎమ్మార్వోలు మున్సిపల్ కమిషనర్లు హాజరయ్యారు. అలాగే గుంతకల్ నియోజకవర్గ వివిధ పార్టీ నాయకులు హాజరై, వైఎస్ఆర్సిపి పట్టణ అధ్యక్షుడు ఖలీల్, యువజన విభాగం నాయకులు అబ్దుల్ బషీద్ మాట్లాడుతూ గుంతకల్లు నియోజకవర్గంలో ఉన్న ఓటర్లకు ఇబ్బందులు, పోలింగ్ బూత్ సర్దుబాట్లు, పోలింగ్ బూతులు పెంపు తదితర అంశాల పైన సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రధానంగా గుంతకల్లు నియోజకవర్గం వ్యాప్తంగా ఆధార్‌తో లింక్ కానివి డబల్ ఓట్లు ఎక్కువగా ఉన్నాయని వాటిని తొలగించాలని. తిలక్ నగర్ ఏరియా కొత్త బస్టాండు నుండి మర్కెట్ యార్డ్ వరకు ఉన్న 120,121, 122, 123, 124,125,126 పోలింగ్ బూత్ ఓటర్లు ఎన్నికల సమయంలో మీల్ ఏరియా, పిడబ్ల్యుఓ కార్యాలయంకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకోవాలంటే ఎక్కువ దూరం, ఇబ్బందిగా ఉంటుందని ఓటు శాతం కూడా తగ్గుతుంది కానుక అందరికీ అందుబాటులో ఉన్న మార్కెట్ యార్డ్‌లో కొత్తగా పోలింగ్ బూతులు ఏర్పాటు చేయాలని. కోరారు. గుంతకల్లులో ఉన్న 37 వార్డులకు సంబంధించిన ఓటర్లు ధోనిముక్కుల ఏరియా వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్థలాలలో నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉన్నారు. కనుక ఆ ప్రాంతంలో ఉన్న ఓటర్లకు ఒక్క కొత్త మున్సిపల్ వార్డ్ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ఆ ప్రాంతంలో ఉన్న ఓటర్లకు కస్తూరిబాయి స్కూల్, ఎన్టీఆర్ స్కూల్, ఆర్.డి.టి కార్యాలయంలో కొత్త పోలింగ్ బూతులు ఏర్పాటు చేయాలని, అంబేద్కర్ నగర్ స్కూల్‌లో పోలింగ్ బూత్‌లో ఓటర్లు ఎక్కువగా ఉన్న కారణంగా ఆ స్కూల్లో 2024 జరిగిన ఎన్నిక లలో ఓటర్లు తమ ఓటును వినియోగించుకోవడం కోసం దాదాపుగా రాత్రి 8:30 గంటలపైన సమయం అయింది. కనుక అక్కడ కూడా పోలింగ్ బూత్‌ల సంఖ్య పెంచాలని, ఓటర్లకు అవగాహన కల్పించేందుకు స్పెషల్ క్యాంప్‌లు నిర్వహించాలని తెలిపారు.ఈ సమావేశంలో, గుంతకల్ తాసిల్దార్, రమాదేవి గుత్తి పామిడి ఎమ్మార్వోలు, కమిషనర్లు సిబ్బంది అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అంబేద్కర్ గురుకుల పాఠశాలను ప్రారంభించాలి

● ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల డిమాండ్

విశాలాంధ్ర-శెట్టూరు : కళ్యాణదుర్గం నియోజకవర్గం లో అత్యంత వెనుకబడిన శెట్టూరు మండలంలో గత రెండు సంవత్సరాల క్రితం మంజూరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను వెంటనే ప్రారంభించాలి ఎమ్మార్పీ ఎస్, ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘం డిమాండ్ చేశారు విద్యార్థు లకు సరైన వసతి భవనాలులేక, మంజూరైన గురుకుల పాఠశాలను ప్రారంభించకుండా అధికారులు కాలయాపన చేస్తూ వచ్చినారు, అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఎస్టీ సంఘాలు, విద్యార్థి సంఘాల ముఖ్య నాయకులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటింగ్ కమిటీ సభ్యులు శెట్టూరు మండలం ములకలేడు (పెరుగు పాల్యం,) వద్దగల సాంఘిక సంక్షేమ వసతి గృహాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సంక్షేమ హాస్టల్‌లో సుమారు 500 మంది విద్యార్థులు చదువుకునేందుకు భవనాలు అనుకూలంగా ఉన్నాయి. కొన్ని మరమ్మత్తులు చేయించాలని, ఈ భవనాలలో నిర్వహించేకొనుటకు అనుకూలంగా ఉన్నందున జిల్లా కలెక్టర్, ప్రభుత్వ అధికారులు, స్థానిక కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు వెంటనే చొరవ తీసుకుని అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, నిరుపేద విద్యార్థుల చదువుకు తోడ్పాటు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి, డాక్టరేట్ అవార్డు గ్రహీత హెచ్.అక్కులప్ప, ఎమ్మార్పీఎస్ అనంతపురం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరు స్వామి, ఎస్సీ ఎస్టీ మానిటింగ్ కమిటీ సభ్యులు నిర్మెట్లఎల్లన్న మాదిగ, ఎమ్ఎస్ఎఫ్ నగేష్, ఎస్సీ ఎస్టీ పరివేక్షణ సమితి ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప, విద్యార్థి సంఘం నాయకులు పాపిరెడ్డిపల్లి పృథ్వి, ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం నియోజక వర్గం అధ్యక్షులు లక్ష్మణమూర్తి, పార్లమెంట్ అధ్యక్షులు చింతర్లపల్లి గౌరయ్య, కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షులు జన్నే సురేష్ బాబు, విట్లంపల్లి ధనంజయ, బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు ఆర్.లక్ష్మన్న, బొబ్బర్లపల్లి రాజశేఖర్, మల్లెల నారాయణ, తదితరులు పాల్గొన్నారు

చెరువులో చేపపిల్లలను వదిలిన అధికారులు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్ : మండలంలోని శ్రీధర ఘట్ట గ్రామ చెరువులోకి మత్స్యశాఖ అధికారులు మంగళవారం బొమ్మన హాళ్ తహశీల్దార్ మునివేలు సమక్షంలో 16,400 చేపపిల్లలను పీఎంఎంఎస్వై పథకం కింద 40 శాతం సబ్సిడీతో చేపపిల్లలను వదిలారు. అయితే నవంబర్, డిసెంబర్‌లలో వదలాల్సిన చేపపిల్లలను నీరు తగ్గుముఖం పడుతున్న సమయంలో వేసవి ప్రారంభమైన తర్వాత చేపపిల్లలు వదలడంపై మత్స్యకార్మికులు అసహనం వ్యక్తం చేశారు. ఈ ఎండలకు చేప పిల్లలు బతకడం కష్టమని.. నీరు తగ్గుతున్న తరుణంలో చేపపిల్లలను వదలడం వల్ల ఆ వేడికి చనిపోతా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఫ్డీఓ పెద్దబాబునాయక్ మాట్లాడుతూ మత్స్యకార్మికులు లబ్ధి కోసం వారి జీవనోపాధిని కల్పించేందుకు చేపపిల్లల పెంపకం చేపడుతుందని అన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా మత్స్యకార్మికులు కుటుంబాలు లబ్ధి పొందాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తిప్పేస్వామి, మత్స్య కార్మిక సంఘం అధ్యక్షులు పక్కీరప్ప, డిస్ట్రిబ్యూటరీ ఉపాధ్యక్షులు మల్లికార్జున, టీడీపీ నాయకులు లింగప్ప, ఉప్పర అనిల్, ఉప సర్పంచ్ వన్నూరుస్వామి పాల్గొన్నారు.

21, 22వ తేదీన రంగస్థల పౌరాణిక నాటక ప్రదర్శనలు..

విశాలాంధ్ర-పామిడి : భారతీయ తెలుగు సాంప్రదాయంలో భాగంగా జానపద, పౌరాణిక, సంస్కారం,సాంస్కృతిక, సాంప్రదాయం, తెలుగు భాషాతత్వం, పద్ధతులు, వినయం, విజ్ఞానం, కట్టుబాట్లు, గౌరవ మర్యాదలు, మాయమైపోతున్న తరుణంలో పామిడి పట్టణంలోని ఎద్దులపల్లి రోడ్డులో స్వరరాగ నాటక కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యం. దేవరాజు దాదాపు 12 సంవత్సరములుగా పౌరాణిక రంగస్థల పద్య నాటకాలను ఔత్సాహిక కళాకారులతో ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా తన సమితి శిక్షణాలయంలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నాడు. అందుకు గుర్తించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సృజనాత్మక తెలుగు భాషా,సాంస్కృతి శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీవిశ్వావసు తెలుగు నామ సంవత్సర వార్షికోత్సవాల సందర్భంగా బీద కళాకారుల సహాయార్థమై స్వరరాగ నాటక కళా సమితికి ప్రభుత్వం రెండు గొప్ప ఉచిత పౌరాణిక పద్య నాటక ప్రదర్శనములు కల్పించినది. ఇందులో భాగంగా ఈనెల 21వ తేదీ శుక్రవారం పామిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాత్రి 8 గంటలకు శ్రీసత్యహరిచంద్ర అను పూర్తి నాటకమును ప్రదర్శింపబడుచున్నది. కావున తిలకించుటకు అందరిని ఆహ్వానించారు. అలాగే గార్లదిన్నె మండలం కొప్పులకొండ గ్రామంలో 27వ తేదీ గురువారం రెండవ నాటకం ప్రదర్శింపబడునని, స్వరరాగ నాటక కళా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యం. దేవరాజు, గౌరవ అధ్యక్షుడు పుంజా. కృష్ణారావు, డైరెక్టర్ స్టేజి మేనేజర్ కొప్పులకొండ బెస్తసుబ్రహ్మణ్యంలు పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

వైద్య విద్యార్థికి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-తాడిపత్రి: వైద్య విద్యార్థికి ఆర్థిక సాయం చేసినట్లు విజయమణి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నిచ్చనమెట్ల రాధాకృష్ణ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వైద్య విద్య కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేద విద్యార్థిని సంధ్య కి తమ వంతు సహాయంగా రూ.10 వేలు ఆర్థిక సాయం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విజయమణి ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

21న గ్రామ పంచాయతీ వేలం పాట

పంచాయతీ కార్యదర్శి శ్యామల

విశాలాంధ్ర-నార్పల : మేజర్ గ్రామ పంచాయతీకి సంబంధించిన ప్రతిఫలం మిచ్చు వ్యాపారాలు.. బస్టాండు, వారపు సంత, పాత బస్టాండ్ సమీపంలో టాయిలెట్ రుసుము, 2025-2026, సంవత్సరానికి గాను వసూలు చేయుటకు నార్పల గ్రామపంచాయతీ కార్యాలయం నందు మార్చి 21వ తేదీ ఉదయం 10 గంటలకు వేలం పాట నిర్వహణ ఉంటుందని పంచాయతీ కార్యదర్శి శ్యామల మంగళవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు.

ఆసక్తి గల వారు ఈ క్రింది షరతులకు లోబడి వేలంలో పాల్గొనవచ్చుని వెల్లడించారు. 1, బస్టాండు-1,00,000, వారపు సంత, రూ.1, 00,000, మూత్రశాలలు, మరుగుదొడ్లు, రూ.50 వేలు ధరావత్తు సొమ్ము (డిపాజిట్) చెల్లించి వేలంపాటదారులు ధరావత్తుతో పాటు సాలెవిన్స్ సర్టిఫికెట్ హాజర పరిచి పాల్గొనవచ్చుని తెలియజేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 19, మార్చి 2025

ప్రజా పంపిణీ వ్యవస్థ నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

విశాలాంధ్ర, పుట్టపర్తి:- సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారులు బాధ్యతగా పనిచేయాలి అని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లోని మిని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారులతో, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ బియ్యం అక్రమ రవాణా అరికట్టి ప్రతి సివిల్ సప్లైస్ డిప్యూటీ ఎమ్మార్వోలు కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు అందిస్తున్న చౌకదాన్య బియ్యం తూకాల్లో మోసం జరగకుండా నిరంతర మీ పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. ప్రతి నెల మీ పరిధిలో ఉన్న 20 చౌక ధాన్యపు దుకాణాలను పరిశీలించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు.

ఎం డి యు వాహనాలను మరియు గ్యాస్ ఏజెన్సులను తనిఖీ చేస్తూ ప్రజల వద్ద నుండి అభిప్రాయ సేకరణలు తీసుకుంటూ ఎక్కడినుండి లోపాలు తలెత్తునచో వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీ డీలర్లకు ఎక్కువ మొత్తంలో వసూలు సిలిండర్ కు చేసిన మరియు కన్స్యూమర్లతో దురుసుగా ప్రవర్తించిన సోకజ్ నోటీసులు జారీ చేయబడినని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీటీలు రమేష్, సింధు, గ్యాస్ ఏజెంట్ ప్రతినిధులు పుట్టపర్తి ప్రశాంతి గ్యాస్ ఏజెంట్స్, గోరంట్ల, కదిరి, తనకల్లు, ఒడిసి, వివిధ మండలాలకు సంబంధించిన, గ్యాస్ ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి..

విశాలాంధ్ర-పుట్టపర్తి : విద్యుత్ మీటర్ రీడర్స్‌కి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు. మంగళవారం విద్యుత్ కార్యాలయంలో రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అనంతరం డీఈ శివరాంకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ రీఛార్జి మీటర్లు వస్తున్న తరుణంలో మీటర్ రీడర్స్‌కి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మినిట్స్ కాపీని సీఎండీ ఇచ్చిన ఎస్క్రో అకౌంట్ ద్వారా మీటర్ రీడర్స్‌కు జీతాలు ఇచ్చేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఎస్ఈ కాంట్రాక్టర్లకు ఎస్క్రో అకౌంట్ ఓపెన్ చేయాలని చెప్పి సంవత్సరం అవుతున్నా అతీగతీ లేదన్నారు. ఇదే విధంగా కొనసాగితే ఆందోళనకు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమానికి మీటర్ రీడింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, అనంతపురం ఉమ్మడి జిల్లా కోశాధికారి బీసీ దస్తగిరి, సిపిఐ పట్టణ అధ్యక్షులు వినోద్, రవి, నాగేష్ నాయక్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

అధికార పార్టీ ఒత్తిళ్లతో రద్దయిన వేలంపాట..

హైడ్రామాలకు వేదికైన పంచాయతీ కార్యాలయం..

విశాలాంధ్ర -లేపాక్షి : చట్టాన్ని అమలు చేయాల్సిన అధికారులు అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లతో పాడిన వేలంను రద్దు చేసిన దుస్థితి లేపాక్షిలో చోటుచేసుకుంది. స్థానిక లేపాక్షి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఉదయం వారపు సంత, బస్టాండులో ఫీజులు వసూలు చేయడం కోసం పంచాయితీ అధికారులు వేలం పాట నిర్వహించారు. అందులో బస్టాండులో ఫీజులు వసూలు చేయడంకు సంబంందించి లేపాక్షి గ్రామానికి చెందిన శంకరరెడ్డి అధికంగా వేలం పాడి వేలం దక్కించుకున్నారు. అయితే వేలం పాడిన 24 గంటల లోపు వేలం పాడిన మొత్తంలో 50 శాతం డిపాజిట్ చెల్లించాలని నిభందనలో పేర్కొన్నారు. అయితే మంగళవారం ఉదయం 12 గంటలకే 50 శాతం మొత్తంను వేలం పాటదారుడు చెల్లించడానికి వెళ్లగా అధికారులు అందుబాటులో లేరు ఈఓఆర్డి ఆనందకుమార్, పంచాయితీ కార్యదర్శి రమేష్ మాట్లాడుతు పంచాయితీ నిభందనల మేరకు వేలం పాట రద్దు చేసి తిరిగి ఎప్పుడు వేలం నిర్వహించేది ప్రకటిస్తామని తెలిపారు. అయితే దానికి భీష్మించిన వేలం పాటదారుడు పంచాయితీ అధికారులతో మాట్లాడుతున్న సమయంలో అధికార పార్టి నాయకులు అడ్డు తగిలి మేము అధికారంలో ఉన్నాం.. అధికారులు మా పనులు చేయాలి గాని మాకు వ్యతిరేకంగా వున్నవారికి ఎలా వేలం పాట అనుమతులు ఇస్తారని ఆగ్రహం వ్యక్తం చేయడంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితికి దారి తీసారు. యస్ఐ నరేంద్ర జోక్యం చేసుకోవడంతో వివాదం సద్దుమణిగింది. అయితే నిభందనల మేరకు డబ్బులు కట్టించకోవాల్సిన అధికారులు సమయాన్ని వృథా చేసి వేలం పాట రద్దు చేస్తున్నట్టు తెలిపారు. వేలం పాటదారునికి వేలం రద్దు నోటీసు ఇవ్వడానికి అధికారులు ప్రయత్నంచిగా వేలం పాటదారుడు నిరాకరించారు. ఈ సందర్భంగా వేలం పాటదారుడు శంకర్రెడ్డి మాట్లాడుతు వేలం పాటలో హెచ్చు పాటపాడగా 50 శాతం మొత్తం చెల్లించడానికి పంచాయితీ కార్యాలయం మంగళవారం 12 గంటలకు వచ్చానని తెలిపారు. అయితే ఆ సమయానికి పంచాయితీ సిబ్బంది తప్ప గ్రామ కార్యదర్శి అందుబాటులో లేక పోయారు. మద్యాహ్నం 2 గంటలకు వచ్చిన కార్యదర్శి, ఈఓఆర్డిలతో డబ్బులు కట్టించుకోవాలని కోరగా నీ సమయం దాటిపోయిందని డబ్బులు కట్టించుకోకుండా నిరాకరించారని తెలిపారు. కొందరు అధికార పార్టీ నాయకులకు తలొగ్గి నా వేలంను రద్దు చేసారని, కోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు.

మట్టి మాఫియాను అడ్డుకున్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పెనుకొండ (సోమందేపల్లి) :సోమందేపల్లి మండల పరిధిలో మట్టి మాఫియా చెలరేగిపోతున్నది. అధికార పార్టీకి చెందిన మాగే చెరువు సర్పంచ్ నరసింహులు తన సొంత జెసిపితో 20 ట్రాక్టర్లు పెట్టి రైల్వేకి మట్టితోలి సొమ్ము చేసుకుంటున్నారు మట్టి మాఫియా నాయకులు.. సంబంధిత అధికారుల దృష్టికి సీపీఐ నాయకులు పలుమార్లు తీసుకొనిపోయిన నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్, ప్రభుత్వ అధికారులు మామూలు మత్తులో ఏమి పట్టించుకోకుండా చెరువుల్లో మట్టి కొండల్లో మట్టి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్న పట్టించుకోవడం లేదు. మంగళవారం కొత్తపల్లి, చెరువులో టిడిపి పార్టీకి చెందిన మాగే చెరువు సర్పంచ్ తన సొంత జెసిపి 20 ట్రాక్టర్లతో అక్రమంగా మట్టితోలి సొమ్ము చేసుకుంటుండగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బాలస్వామి, అక్కడికి చేరుకొని మీకు ఎవరన్నా పర్మిషన్ ఇచ్చారా మీరు ఏ హక్కుతో మట్టి తోలుతున్నారు అని ప్రశ్నించారు. వెంటనే ఇరిగేషన్ డిపార్ట్మెంట్ డిఈకి ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సర్పంచ్ నరసింహులు డిఈ వచ్చి ట్రాక్టర్లు నిలబెట్టి మన్ను తోలద్దని చెప్పినా ఏమాత్రం స్పందించకుండా యధావిధిగా మన్ను తోలుతున్నారన్నారు. తక్షణమే సంబంధిత అధికారులు మట్టి మాఫియా చేసే వారిపై చర్యలు తీసుకుని ప్రజాధనం దుర్వినియోగం కాకుండా కాపాడాలని సిపిఐ పార్టీ నాయకులు, కొత్తపల్లి గ్రామస్తులు డిమాండ్ చేశారు.

ఉచితంగా ఇసుకను అందుబాటులో ఉంచుతాం..

- కలెక్టర్ టీఎస్ చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో పారదర్శకంగా పటిష్టంగా ఉచిత ఇసుక సరఫరాను అమలు చేయాలని కలెక్టర్ టీఎస్ చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలో ఉచిత ఇసుక అమలపై డి ఎల్ఎస్‌సి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమీక్ష సమావేశంనిర్వహించారు. జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా గనులు శాఖ అధికారి పెద్దిరెడ్డి ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినియోగదారులకి నాణ్యమైన ఇసుకను సరఫరా చేయాలని అందుకు పూర్తి బాధ్యత మైనింగ్ శాఖ అధికారులు బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ప్రవాహాలకు ఆనుకుని ఉన్న గ్రామాల పరిధిలోని వ్యక్తిగత ఉపయోగం లేదా సమూహ పనుల కోసం వినియోగ దారులచే ఇసుకను తీసుకొనవచ్చన్నారు. వివిధ దినపత్రికలలో వచ్చే ప్రతికూల వార్తలకు అదే రోజు రిజాండర్ సమర్పించా లని మైనింగ్ అధికారులను ఆదేశించారు. ఇసుక డంపింగ్ యార్డులు క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆర్డిఓ లను ఆదేశం చారు. ప్రతి 15 రోజులకు ఒకసారి ఆర్డీవోల పర్యవేక్షణలో ఇసుకపై సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవాలని తెలిపారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు నివేదికలు, జాయింట్ కలెక్టర్‌కు అందజేయాలని ఆదేశించారు. ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా, నిల్వ, బ్లాక్ మార్కెటింగ్‌పై రోజువారీగా కేసులు రిజిస్టర్ చేస్తున్నామన్నారు. డయల్ 100, 102కి ఫోన్ చేసి ఎక్కడైనా అక్రమ తవ్వకాలు, రవాణా జరుగుతుంటే ఫిర్యాదులు చేయవచ్చని, ఫిర్యాదులపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, జల వనరుల శాఖ అధికారి, పర్యావరణ అధికారి, మైనింగ్ అధికారులు పాల్గొన్నారు.

కిడ్నాపర్ల ముఠా అరెస్ట్

ముగ్గురి ప్రాణాలు కాపాడిన పోలీసులు

మూడు తుపాకులు,రూ.1.50 లక్షలు స్వాధీనం

విశాలాంధ్ర, పుట్టపర్తి, గుడిబండ: శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర సర్కిల్ పరిధిలో పోలీసులు కిడ్నాపర్ల ముఠా ఆట కట్టించి ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ రత్న వెల్లడించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరులతో కర్ణాటక రాష్ట్రానికి చెందిన కిడ్నాపర్లు ఏడుగురు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి మూడు తుపాకులు 7 తూటాలు 1,50,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలు వెల్లడించారు., మడకశిర మండలం బిటి హళ్లి గ్రామానికి చెందిన మనోహర్ మధుగిరి సమీపంలోని పుట్టిన హళ్లి గ్రామం వద్ద అదృష్ట భైరవి ఆలయం నిర్మిస్తూ అక్కడే ఉండేవాడు. ఈ క్రమంలో కర్ణాటక రాష్ట్రం తుమకూరుకు చెందిన సిద్ధ గంగప్ప రాజేష్ మరో ఐదుగురు నిందితులతో కలిసి చెడు వ్యసనాలకు బానిసలై గుప్త నిధులు తవ్వితే ఎక్కువ మొత్తంలో డబ్బు సంపాదించవచ్చని మా పొలంలో గుప్తనిధులు ఉన్నాయి తవ్వేందుకు రావాలంటూ మనోహర్ కోరారన్నారు. అందుకు ఆయన అంగీకరించకపోవ డంతో గుడి వద్ద పూజలు చేసుకుంటూ ఉంటామని మాకు ఈ సాయం చేయాలని నిందితుల కోరడంతో మనోహర్ అంగీకరించాడన్నారు. చిన్న వయసులోనే మను అదృష్ట భైరవి ఆలయం నిర్మిస్తూ బాగా డబ్బులు సంపాదించాడని అతనిని కిడ్నాప్ చేస్తే పెద్ద మొత్తంలో డబ్బులు లాక్కోవచ్చని భావించిన నిందితులు ఈ నెల 6వ తేదీన మనోహర్ స్వగ్రామం మడకశిర మండలం బిటిహళ్లి వద్ద మనుతోపాటు అతని డ్రైవర్ మనోహర్ మను అన్న రాజేష్‌ను కిడ్నాప్ చేసి మధుగిరి వద్ద మను కార్యాలయంలోకి వెళ్లి డబ్బులు ఇవ్వాలని రెండు రౌండ్లు కాల్పులు జరిపి బెదిరించారు . అక్కడి నుంచి వారిని తీసుకెళ్లి కొడుకు జిల్లా పశ్చిమ కనుమల్లో ఏకాంత గృహంలో నిర్బంధించి తీవ్రంగా కొట్టారు . ఈ క్రమంలో అసిస్టెంట్ రవి సాయంతో మను బంగారు నగల నమ్మి 11 లక్షల రూపాయలు నిందితులకు అప్పగించారు. ఆ డబ్బు తీసుకెళ్లిన రవి అనే అతనిని నిందితుల నిర్బంధించారు. ఇంకా కోటి రూపాయలు కావాలంటూ నిందితుల డిమాండ్ చేశారు. ఆస్తులను డబ్బు తీసుకురావాలంటూ మనోహర్‌ను వదిలిపెట్టి మను సోదరుడు రాజేష్ డ్రైవర్ ఆర్. మను అక్కడే నిర్బంధించారు. అక్కడ నుంచి బీటీ హళ్లికి వచ్చిన మనోహర్ గుడిబండ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో పెనుకొండ డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మడకశిర సీఐ రాజ్‌కుమార్, గుడిబండ ఎస్సై రాజకుల్లాయప్ప, రొల్ల ఎస్సై వీరాంజనేయులు ఆధ్వర్యంలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బృందాలుగా ఏర్పడి చాకచక్యంగా ఫిర్యాదుదారుడైన మనోహర్ చేత నిందితులను ఇక్కడికి రప్పించి అరెస్టు చేశారు.

సమాజ సేవకురాలు సుజాతకు మహిళా శిరోమణి పురస్కారం కైవసం

విశాలాంధ్ర-ధర్మవరం: సమాజ సేవకురాలు, మెహర్ బాబా భక్తురాలు అయిన సుజాతకు ఇటీవల మహిళా దినోత్సవ సందర్భంగా జాబిల్లి మాసపత్రిక 12వ వార్షికోత్సవం సందర్భంగా మహిళా శిరోమణి పురస్కార అవార్డును" కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా సుజాత మాట్లాడుతూ పెనుకొండలో జరిగిన రచయితలు జిల్లా స్థాయి పుర ప్రముఖులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రతినిధుల సమక్షంలో నాకు ఈ అవార్డు ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. అంతేకాకుండా హిందీ భాషలో చక్కటి ప్రసంగాలు చేస్తున్న నన్ను గుర్తించడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. సౌత్ ఇండియా ఎన్జీవో కోఆర్డినేటర్ డాక్టర్ సత్య నిర్ధారన్ ప్రతిపాదనను ఆమోదించి అవార్డు అందజేయడం నిజంగా ఎంతో తృప్తికరంగా ఉందని తెలిపారు. తాను వృద్ధుల సామాజిక ఆరోగ్యము కొరకు ఉచిత శిబిరాలు నిర్వహిస్తున్నానని, ఈ శిబిరాలు మెహర్ బాబా ప్రేమికులకు, పేద ప్రజల ఆరోగ్యం కుదటపడుటకు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. అవార్డుతో పాటు ప్రశంసా పత్రం కూడా ముఖ్య అతిథుల చేతులమీదుగా అందుకోవడం ఆనందదాయకమని తెలిపారు.

నృత్యాంజలి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి..

..గురువు మానస

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని కళాజ్యోతిలో ఈనెల 19వ తేదీ సాయంత్రం 5 గంటలకు మానస నృత్య కళా కేంద్రం వారిచే నృత్యాంజలి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు గురువు మానస తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ స్వర్గీయ నృత్యం మనరు అయిన శోభా నాయుడు, శివశంకర్ మాస్టర్ కు కళాంజలి అర్పిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి రచయిత దర్శకులు తేజుమూర్తుల మురళీధర్, అల్ట్రా టీవీ డాక్టర్ హరిప్రసాద్, వరల్డ్ లేజర్ పప్పేట్ అవార్డు గ్రహీత షిండే చిదంబరం, రంగస్థల సకల వృత్తి కళాకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు పెద్దిపోగు ఆనంద్, యాక్టర్ దర్శకులు అండ్ రివ్యూ ఐమాక్స్ కాలి చరణ్, రంగస్థలం సినిమా అండ్ బుల్లితెర నటులు మల్లాది భాస్కర్, టీవీ అండ్ సినిమా యాక్టర్ హైదరాబాద్ అల్లరి అర్జున్, త్రినంది అవార్డు గ్రహీత టీవీ అండ్ సినీ నటులు ఆకెళ్ళ గోపాల కృష్ణ, తోలుబొమ్మల చిత్ర కళాకారులు ధరవాయి చలపతి పాల్గొంటున్నారని, నృత్యాంజలి వేడుకలను జయప్రదం చేయాలన్నారు

పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కాదు -నో టచ్ నేర్పాలి..

సిడిపిఓలు లక్ష్మి, కవిత..



విశాలాంధ్ర ధర్మవరం:: పిల్లలకు గుడ్ టచ్ బాటచ్ కాదు అని నో టచ్‌ను నేర్పాలని, గ్రామ, పట్టణాలలో ప్రతి మహిళా పోలీస్ పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించాలని సిడిపిఓలు లక్ష్మి, కవిత తెలిపారు. మంగళవారం ధర్మవరం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ, వార్డ్ సచివాలయంలో పిల్లలు మహిళలు ప్రశాంతంగా ఉండటానికి గ్రామాలలో పని చేయదానికిప్రతి మహిళా పోలీస్ పిల్లల కొరకు ఉన్న చట్టాలను క్షుణ్ణంగా తెలుసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు. నేడు మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ సమితి, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పిల్లలు శారీరక,మానసిక ఉద్రేకం కలిగించే అంశాలు,బాలల న్యాయ చట్టం,బాల్య వివాహాలు నిలుపుదల గురించి వివరించడం జరిగిందన్నారు. ధర్మవరం ఆర్డీఓ ఆఫీసు సమావేశ మందిరంలో డివిసనల్ స్థాయి మహిళా పోలీసులు పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు కార్యశాలలో శిక్షణ తరగతులను నిర్మించడం జరిగిందన్నారు. పిల్లలను ప్రభావితం చేసే అంశాలు మన చుట్టూ చాలా ఉన్నాయి అని, వాటి గురించి మహిళా పోలీసులు పూర్తిగా తెలుసుకుని పిల్లలను వాటి నుండి రక్షించవలసిన అవసరం ఉందని సూచించారు. ముఖ్యంగా బాలికలు లైంగిక వేధింపులకు గురి కాకుండా చూసుకోవాల్సిన బాధ్యతను హాజరైన వారికి గుర్తు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న స్కూల్స్ విజిట్ చేసి ఎవరైతే దుర్భాలమైన పరిస్థితులలో ఉన్న పిల్లలు,ఒంటరి తల్లిదండ్రులు ఉన్న పిల్లలు,ఇబ్బందులకు గురి కాబడే పిల్లలు ఉంటారో వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఆ పిల్లలను టార్గెట్ చేసుకుని బాల్య వివాహాలు చేయడం,ట్రాప్ చేయడం వంటివి జరగకుండా చూసుకోవాలి అని తెలియచేశారు. బాల్య వివాహాలు నిలుపుదలలో ఎవరిని ఉపేక్షించేది లేదని వారి పట్ల చట్ట పరంగా చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు. అలాగే బాల్య వివాహాలు నిలుపుదలలో పంచాయతీ స్థాయిలో ఉన్న అధికారులు కలిసి మెలసి పని చేయాలని, అలా పాల్గొనే వారికి కూడా ప్రభుత్వం అండదండలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ మహేష్, చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప, ప్రొటెక్షన్ ఆఫీసర్స్ నాగలక్ష్మి, మురళిదర్,సోసియల్ వర్కర్ ఆనంద్,వనజాక్షి, పవన్ పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయరాదు..

డీఎస్పీ హేమంత్ కుమార్..

విశాలాంధ్ర ధర్మవరం:: ధర్మవరం సబ్ డివిజన్లో విధులు నిర్వర్తించే ప్రతి పోలీస్ కుటుంబం ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయరాదని, ఎప్పటికప్పుడు ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవాలని డీఎస్పీ హేమంత్ కుమార్ తెలిపారు. మంగళవారం ఎస్పీ రత్న ఆదేశాల మేరకు పట్టణంలోని పుట్టపర్తి రోడ్డు షిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో ఉచిత గుండె వైద్య శిబిరమును డీఎస్పీ హేమంత్ కుమార్ నిర్వహించారు. ఈ శిబిరంలో కిమ్స్ సవేరా హాస్పిటల్ వివిధ విభాగాల వైద్యుల పర్యవేక్షణలో పోలీసులకు, వారి కుటుంబ సభ్యులకు వైద్య చికిత్సలను అందించడం జరిగింది.శిబిరంలో జిఆర్‌బి ఎస్/బిపి/ఈసీజీ/2 డి ఈకో ఉచితంగా నిర్వహించడం జరిగింది. పోలీస్ కుటుంబ సభ్యులతో పాటు పాత్రికేయ కుటుంబ సభ్యులు కూడా పాల్గొని కిమ్స్ సవేరా హాస్పిటల్ వైద్యులచే వైద్య చికిత్సలను పొందడం జరిగింది. అనంతరం దాదాపు 200 మందికి వైద్య చికిత్సలను అందించడం జరిగిందని డిఎస్పి తెలిపారు. ధర్మవరం సబ్ డివిజన్ లోని అన్ని పోలీస్ స్టేషన్లో సిఐలు, ఎస్సైలు, ఏఎస్ఐలు, హెూంగార్డులు కుటుంబ సభ్యులతో కలిసి ఈ వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ ఇటువంటి శిబిరాలు నిర్వహించడం పట్ల పోలీస్ కుటుంబాలకు ఎంతో ఉపయోగ పడిందని సబ్ డివిజన్ పోలీసులు తెలుపుతూ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం సబ్ డివిజన్లోని పోలీసుల కుటుంబాలు పాల్గొన్నాయి.

చింతచెట్టు నుంచి కాలు జారిపడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని పి బ్యాడిగేరా గ్రామంలోని సత్యప్ప పొలంలో చిత్త చెట్టు ఎక్కి చింతకాయలు దులుపే క్రమంలో చంద్రప్ప అనే వ్యక్తి చెట్టు నుంచి కాలుజారి కిందపడిన సంఘటనలో మృతి చెందినట్లు స్థానిక పోలీస్ స్టేషన్లో మృతుని కుమారుడు మారుతి ఫిర్యాదు చేశారు. వివరాలకు వెళితే పి. బ్యాడిగేరా గ్రామంలో సత్యప్పకు చెందిన చింత పలాసయాన్ని గుడిబండ మండలం రామకృష్ణప్ప కొనుగోలు చేయగా పూజారిపల్లి గ్రామానికి చెందిన చంద్రప్పతోపాటు పలువురు కూలీలను సోమవారం చింతకాయలు పెరకడానికి తీసుకురాగా చింత కాయలను దులుపుతున్న క్రమంలో చంద్రప్ప కాలుజారి కింద పడ్డాడు. దీంతో ఆయనకు తీవ్ర రక్తస్రావం కావడంతో వెంటనే మడకశిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందినట్లు కుమారుడు మారుతీ పోలీస్ స్టేషన్లు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు. మృతునికి ఇద్దరు భార్యలు కాగా మొదటి భార్య శివలింగమ్మకు సంతానం లేకపోవడంతో అంజనమ్మ రెండవ పెళ్లి చేసుకున్నాడు. ఈమెకు కుమారుడు మారుతి కుమార్తె రంజితలు ఉన్నారు. మృతుని కుమారుడు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పోలీస్‌లు దర్యాప్తు చేస్తున్నారు.

అగళిలో చింతచెట్లుకు నిప్పు.. బాధితురాలికి రూ.లక్ష వరకు నష్టం

విశాలాంధ్ర-అగళి: అగళి గ్రామ పంచాయతీలోని సరోజమ్మ అనే మహిళా రైతుకు చెందిన పొలంలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు చింత చెట్లకు నిప్పు పెట్టడంతో చెట్లు కాలిపోయాయి. తాను జీవనోపాధి కోసం 30 చింత చెట్లు ను పెంచి పోసించానని కాని గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం తో చెట్లు కాలిపోయి దాదాపు లక్ష వరకు పంట నష్టం జరిగిందని ఆవేదనను వ్యక్తం చేసింది. ప్రభుత్వం స్పందించి ఆదుకుని న్యాయం చేయాలని బాధితురాలు, గ్రామస్తులు కోరారు.

22న బహిరంగ వేలం

విశాలాంధ్ర, ధర్మవరం:: పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో దినవారపు మార్కెట్ , జంతు వధశాల కు సంబంధించిన బహిరంగ వేళ ఈనెల 22వ తేదీ ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. ఆసక్తిగల వేలంపాటదారులు సకాలంలో పాల్గొనాలని తెలిపారు. ఈ బహిరంగ వేలం ఈనెల 10వ తేదీన, 19వ తేదీన జరగాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల ఈనెల 22వ తేదీకి వాయిదా వేయడం జరిగిందని తెలిపారు.

ఘనంగా ఒడ్నమ్మ దేవికి జ్యోతుల ఉత్సవాలు

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని నర్సంబూది గ్రామ పొలిమేరలో వెలసిన ఒడ్నమ్మ దేవికి మంగళవారం వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. ఇందులో భాగంగా నరసం బూధి గ్రామ మహిళాలు భక్తిశ్రద్దలతో జ్యోతులను వాయిద్యాల నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మవారి చుట్టూ ప్రదక్షిణలు చేసి జ్యోతులను అర్పించారు. వార్షికోత్సవ సందర్భంగా అమ్మవారికి వేకువ జాము నుండి అభిషేకాలు నిర్వహించి ధూప దీప నైవేద్యాలు సమర్పించి రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాద వినియోగం చేపట్టారు.ఈ ఉత్సవాల్లో జడ్పీటీసీ ఉమేష్ మండల ప్రధాన కార్యదర్శి జయప్ప అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మహిళ అదృశ్యం.. కేసు నమోదు

విశాలాంధ్ర, గోరంట్ల : గోరంట్ల మండలంలోని బెల్లాల చెరువు వద్ద గల జేజేఐ పరిశ్రమలో పనిచేస్తున్న కే.అర్చన (23) అదృశ్యమైనట్లు తండ్రి లక్ష్మీ నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బోయశేఖర్ తెలిపారు, సోమందేపల్లి మండలం వెలగమాకులపల్లి గ్రామానికి చెందిన అర్చన కుటుంబ కలహాలతో భర్తను వదిలి పుట్టింట్లో గత ఏడాదిగా ఉంటున్నది. రోజువారిలో భాగంగా బెల్లాల చెరువు వద్ద గల పరిశ్రమకు వెళ్లి వస్తానని 17వ తేదీ ఉదయం ఇంటి నుండి వచ్చి మళ్లీ ఇంటికి వెళ్లలేదని ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో పాటు ఆచూకీ తెలియకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

నేడు మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ బీజేపీలో చేరిక

విశాలాంధ్ర- ధర్మవరం : భారతీయ జనతా పార్టీలోకి మాజీ సర్పంచ్ ఏలుకుంట్ల తిరువీధుల లక్ష్మీనారాయణ చేరుతున్నట్లు బిజెపి రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర(సాకే చంద్ర శేఖర్) ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10.గంటలకు ఎన్డీఏ కార్యాలయం నందు ధర్మవరం రూరల్ ఏలుకుంట్ల గ్రామానికి సంబందించి తిరువీధుల.లక్ష్మీనారాయణ (మాజీ సర్పంచ్) వారి అనుచర వర్గం ఆంధ్ర రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్యశాఖ మంత్రులు వై.సత్యకుమార్ యాదవ్ అభివృద్ధి నచ్చి జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హిందూ టైగర్ కగ్గోలు హరీష్ బాబు ఆధ్వర్యంలో బీజేపీలో చేరుతున్నారు. అందుబాటులో ఉన్న నాయకులు కార్యకర్తలు కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు.

పదో తరగతి పరీక్షల సిబ్బంది పారితోషికాన్ని పెంచండి...

స్కూల్ టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

విశాలాంధ్ర -పెనుకొండ : పదోతరగతి పరీక్షలు నిర్వహణలో ఉన్న సిబ్బంది ఇన్విజిలేటర్ల పారితోషికం పెంచాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.వి.కృష్ణారెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.మారుతి ప్రసాద్,పి.జయకృష్ణ వర్కింగ్ మరియు అసోసియేట్ ప్రెసిడెంట్స్ సి.నరేష్ కుమార్, మక్కిశెట్టి కుమార్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నవోదయ, గురుకుల ప్రవేశ పరీక్షల రెమ్యునరేషన్ రెండు వందల వరకు ఇస్తున్నారు కాని పదవ తరగతి పరీక్షా విధులకు మాత్రం చాలా సంవత్సరాల నుండి చాలా తక్కువ మొత్తం చెల్లిస్తున్నారని అందువలన రెమ్యూనరేషన్ పెంచవలసిన అవసరం ఉందన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు ప్రభుత్వం కేటాయించిన విధంగా పదవ తరగతి పరీక్షలకు బడ్జెట్ కేటాయింపులు జరగాలన్నారు. దూరంతో సంబంధం లేకుండా ఛీప్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, కారు కస్టోడియన్లు, ఇన్విజిలేటర్లు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లైయింగ్ స్క్వాడ్ రెమ్యునరేషన్ పెంచాలన్నారు.

బత్తలపల్లిలో బీసీ గర్ల్స్ హాస్టల్ ప్రారంభించడం హర్షనీయం

మంత్రి సత్య కుమార్‌కు కృతజ్ఞతలు

ఏఐఎస్బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతలయ్య

విశాలాంధ్ర, ధర్మవరం : నియోజకవర్గం బత్తలపల్లి మండల కేంద్రంలో విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బిసి గర్ల్స్ హాస్టల్ ప్రారంభించడం పట్ల ఏఐఎస్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతులయ్య హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వారు మాట్లాడుతూ హాస్టల్ ప్రారంభించడం వల్ల బత్తలపల్లి గ్రామపంచాయతీలో ఉన్న విద్యార్థులు ప్రతిరోజు గ్రామం నుంచి వచ్చి బత్తలపల్లి విద్యనభ్యసించి తిరిగి గ్రామాలకు వెళ్లాలంటే ఆటో చార్జీలు రవాణా చార్జీలు ఎక్కువై విద్యార్థులు చదువు మానేసేటువంటి పరిస్థితి గతంలో ఉండేదని పేర్కొన్నారు. కానీ నేడు ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అదే విధంగా నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమారు సార్ హాస్టలును ప్రారంభించి విద్యార్థుల జీవితాలకు ముందడుగు వేసే విధంగా చర్యలు తీసుకోవడం హర్షించదగ్గ విషయం అని తెలిపారు. తదుపరి మంత్రి సత్య కుమార్ యాదవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఇలాంటి అభివృద్ధి నియోజకవర్గంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యల పట్ల అలాగే కొనసాగించాలని కోరారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 19, మార్చి 2025

గురుకుల పాఠశాలను వెంటనే ప్రారంభించాలి

విశాలాంధ్ర -శెట్టూరు : కళ్యాణదుర్గం నియోజకవర్గం లో అత్యంత వెనుకబడిన శెట్టూరు మండలంలో గత రెండు సంవత్సరాల క్రితం మంజూరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను వెంటనే ప్రారంభించాలి ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘం డిమాండ్ చేశారు విద్యార్థులకు సరైన వసతి భవనాలులేక, మంజూరైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ప్రారంభించకుండా అధికారులు కాలయాపన చేస్తూ వచ్చినారు, అనంతపురం జిల్లా ఎమ్మార్పీఎస్, ఎస్సీ ఎస్టీ సంఘాలు, విద్యార్థి సంఘాల ముఖ్య నాయకులు, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటింగ్ కమిటీ సభ్యులు శెట్టూరు మండలం ములకలేడు (పెరుగు పాల్యం,) వద్దగల సాంఘిక సంక్షేమ వసతి గృహంను మంగళవారం పరిశీలించారు ఈ యొక్క సంక్షేమ హాస్టల్ నందు సుమారుగా 500 మంది విద్యార్థులు చదువు కునేందుకు భవనాలు అనుకూలంగా ఉన్నాయి, కొన్ని మరమ్మత్తులు కల్పించుకొని, ఈ భవనాలలో నిర్వహించే కొనుటకు అనుకూలంగా ఉన్నందున జిల్లా కలెక్టర్,ప్రభుత్వ అధికారులు, స్థానిక కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు వెంటనే చొరవ తీసుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ, నిరుపేద విద్యార్థుల చదువుకు తోడ్పాటు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధికార ప్రతినిధి,డాక్టరేట్ అవార్డు గ్రహీత హెచ్, అక్కులప్ప,ఎమ్మార్పీఎస్ అనంతపురం ఉమ్మడి జిల్లాల ఉపాధ్యక్షులు టైగర్ వన్నూరుస్వామి, ఎస్సీ ఎస్టీ మానిటింగ్ కమిటీ సభ్యులు నిర్మెట్ల ఎల్లన్న మాదిగ, ఎమ్ఎస్ఎఫ్ నగేష్, ఎస్సీ ఎస్టీ పరివేక్షణ సమితి ప్రధాన కార్యదర్శి కుల్లాయప్ప, విద్యార్థి సంఘం నాయకులు పాపిరెడ్డిపల్లి పృధ్వి, ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం నియోజకవర్గం అధ్యక్షులు లక్ష్మణమూర్తి, పార్లమెంట్ అధ్యక్షులు చింతర్లపల్లి గౌరయ్య,కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షులు జన్నే సురేష్ బాబు, విట్లంపల్లి ధనంజయ,బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు ఆర్, లక్ష్మన్న, బొబ్బర్లపల్లి రాజశేఖర్, మల్లెల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జనను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర -ఉరవకొండ : ఈనెల 23న తిరుపతిలో జరిగే రాయలసీమ మాలల సింహ గర్జనను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం విడపనకల్లు మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు మొలక బాల రామాంజనేయులు ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా బాల రామాంజనేయులు మాట్లాడుతూ మాలల అస్తిత్వం, ఆత్మ గౌరవం కోసం మాలలను ఐక్యం చేయడం కోసం మాలల సింహ గర్జన బహిరంగ సభ నిర్వహిస్తున్నమన్నారు. మాలలకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ఖండిస్తూ మాల మహానాడు ఉద్యమించక తప్పదన్నారు .ఈ సభ ఎవరికీ వ్యతిరేకం కాదని, మాల జాతి జాగృతం కోసమే నిర్వహిస్తున్నామని,విద్యార్థులు,యువత,ఉద్యోగులు, ప్రజలందరూ పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు సుంకన్న, మునేయ్య, గోవిందు, వీరేష్, సురేంద్ర కుమార్, ఉపేంద్ర, శేఖర్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నారా రామ్మూర్తి నాయుడు జయంతి

విశాలాంధ్ర - గుంతకల్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు తమ్ముడు అయిన నారా రామ్మూర్తి నాయుడు జయంతి సందర్భంగా నారా రోహిత్ , నారా రోహిత్ అభిమాన సంఘం నాయకులు కాంతారావు,సతీష్, బండారు శివ, బండారు పులి, రంగా రావు గార్ల ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ క్యాంపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గుంతకల్ మండల ఇన్చార్జి లిగుమ్మనూరు నారాయణస్వామ పాల్గొని బ్లడ్ డొనేషన్ నిర్వహితులను బ్లడ్ డోనర్లనులి అభినందించారు. సుమారుగా 60 మంది రక్త దాతలులి స్వయంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారని కార్య నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, తలారి మస్తానప్ప, మాజీ కౌన్సిలర్ అంజి, హనుమంతు, మాజీ జెడ్పిటిసి మాతృ నాయక్, చిప్పగిరి ప్రతాప్, కోడిశీన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అధిక పని ఒత్తిడి ఉపశమనం కోసం

విశాలాంధ్ర - కనేకల్ : కనేకల్ గ్రామంలో మంగళవారం రోజున ఎంపీడీవో కార్యాలయలో పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న అధిక పని భారం నుండి ఉపశమనం కల్పించాలని కోరుతూ పంచాయతీ అధికారులు కార్యదర్శులు అందరూ కలిసి డీఎల్ డీవో వారికి వినతిపత్రంను సమర్పించారు.

కెనరా బ్యాంకు భవనం రిన్నోవేషన్ సందర్భంగా ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - శింగనమల : మండల పరిధిలోని నాయన పల్లి క్రాసింగ్‌లో గల వెంకటంపల్లి కెనరా బ్యాంక్ భవనం రిన్నోవేషన్ సందర్భంగా తిరుపతి సర్కిల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ పాండురంగ మిత్యంతయ్య అనంతపురం రీజనల్ మేనేజర్ శ్రీ లారెన్స్ డిఎం యాదయ్యలు మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాతాదారుల ఉద్దేశించి కెనరా బ్యాంక్ జిఎం మాట్లాడుతూ ఖాతాదారులందరూ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఖాతాదారులను సన్మానించారు,ఈ కార్యక్రమంలో వెంకటం పల్లి శాఖ బ్రాంచ్ మేనేజర్ డి రాజేంద్రప్రసాద్ బ్రాంచ్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ సుధీర్ కుమార్ అసిస్టెంట్ మేనేజర్ మాధవి లత, నాగేంద్ర గుప్తా, శ్రీ లక్ష్మీ, గౌసియా బేగం, కే హరినాథ్, నరసింహ, బిజినెస్ కరస్పాండెంట్స్ రామ్మోహన్ రెడ్డి,శామీర్,పార్థసారథి, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పదోతరగతి పరీక్షల సిబ్బంది పారితోషికం పెంచండి

విశాలాంధ్ర -పెనుకొండ : పదోతరగతి పరీక్షలు నిర్వహణలో ఉన్న సిబ్బంది ఇన్విజిలేటర్ల పారితోషికం పెంచాలని స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యం.వి.కృష్ణారెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి.మారుతి ప్రసాద్,పి.జయకృష్ణ వర్కింగ్ మరియు అసోసియేట్ ప్రెసిడెంట్స్ సి.నరేష్ కుమార్, మక్కిశెట్టి కుమార్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నవోదయ, గురుకుల ప్రవేశ పరీక్షల రెమ్యునరేషన్ రెండు వందల వరకు ఇస్తున్నారు కాని పదవ తరగతి పరీక్షా విధులకు మాత్రం చాలా సంవత్సరాల నుండి చాలా తక్కువ మొత్తం చెల్లిస్తున్నారని అందువలన రెమ్యూనరేషన్ పెంచవలసిన అవసరం ఉందన్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు ప్రభుత్వం కేటాయించిన విధంగా పదవ తరగతి పరీక్షలకు బడ్జెట్ కేటాయింపులు జరగాలన్నారు. దూరంతో సంబంధం లేకుండా ఛీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు, కారు కస్టోడియన్లు, ఇన్విజిలేటర్లు, సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లైయింగ్ స్క్వాడ్ రెమ్యునరేషన్ పెంచాలన్నారు. సివిల్ సప్లై డిప్యూటీ తాహసిల్దారులు బాధ్యతగా పనిచేయాలి.

నూతనంగా వెలసిన రేణుకా ఎల్లమ్మ

విశాలాంధ్ర -పామిడి : పామిడి పట్టణంలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్ ప్రక్కన నూతనంగా వెలసినది రేణుకాఎల్లమ్మ దేవత నమ్ముకున్న భక్తులకు కొంగు బంగారమై భక్తుల కోరికలు నెరవేరుస్తూ ఉందని ప్రతి మంగళవారం,శుక్రవారం రోజుల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వచ్చిన భక్తుల మొక్కులను,సమస్యలను,కోరికలను తీర్చే దేవతని వారం వారం భక్తాదులు దండోప దండాలుగా సుదీర్ఘ దూర ప్రాంతం నుంచి కూడా భక్తాదులు వస్తున్నారు. బోయ ఇంట వాల్మీకి పుట్టినట్లు అదే బోయ కులంలో రామేశ్వరమ్మ అను ఆమెకు అమ్మవారు ఆవగించడంతో భక్తాదులు అడగడానికి వచ్చిన వారి సమస్యలు పరిస్కారం అవుతున్నట్లు వచ్చిన భక్తాదులు పేర్కొంటున్నారు. కోరికలు నెరవేరాయని సమస్యలు పరిష్కారమయ్యాయని భక్తాదులు వారి శక్తి మేరకు ముడుపులు అందజేస్తున్నారు. మరి కొంతమంది ఆ రెండు దినములు అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నారు. ముడుపులలో భాగంగా మంగళవారం భక్తులు జానపద బుర్రకథ చెప్పించారు.రంగనాయకులు, బెస్తసుబ్రమణ్యం, ఓబులపతి, ఓబులేష్,అశోక్,వినోద్, అనిల్ కుమార్ తదితరులు కమిటీగా ఏర్పడి శరవేగంగా అభివృద్ధి చేస్తున్నారు.

కన్నా వెంకటేష్‌కు డొక్కా సీతమ్మ జాతీయ పురస్కారం

విశాలాంధ్ర -ధర్మవరం : శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన రజినీ ట్రస్ట్ వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ కు డొక్కా సీతమ్మ జాతీయ పురస్కారములు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొన్నూరు కిరాణా అసోసియేషన్ కళ్యాణ మండపం నందు ఆదివారం మన పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ 9వ వార్షికోత్సవం సందర్భంగా మన పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ చైర్మన్ టి. ఉమా శంకర్ , ప్రముఖ కవి రచయిత రంగు శెట్టి రమేష్, ఉద్యోగ రాజకీయ విశ్లేషకులు చందు సాంబశివరావు, స్థానిక నాయకులు పార్వతి నాయుడుచేతుల మీదగా డొక్కా సీతమ్మ జాతీయ పురస్కారాలను అందుకోవటం జరిగింది అని సంతోషాన్ని వ్యక్తం చేశారు. డొక్కా సీతమ్మ జాతీయ పురస్కారాల అవార్డు నన్ను ఎంపిక చేసిన మన పొన్నూరు బ్లడ్ అసోసియేషన్ చైర్మన్ తిరుమల శెట్టి ఉమాశంకర్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు రావడానికి ముఖ్య కారణం నిరంతరం తాను 5 సంవత్సరాల నుంచి ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించినందుకు వచ్చిందని తెలిపారు. తనకు అవార్డు రావటం వలన మరింత బాధ్యతలు పెరిగిందని ,జాతీయ పురస్కారం రజనీ ట్రస్ట్ సభ్యులు రక్తబంధం ట్రస్ట్ సభ్యులు మా మిత్రులు శ్రేయోభిలాషులందరికీ ఈ అవార్డు అంకితమన్నారు. ఐదు సంవత్సరాలుగా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తూ, ఎంతో మంది తలసేమియా చిన్నారులకు రక్తదానం చేస్తూ, నిరుపేద నిత్యవసర సరుకులు అత్యవసర సమయంలో ఆర్థిక సాయం అనేక సేవా కార్యక్రమాల్ని నిర్వహిస్తూ, ఆకలితో ఉన్న అభాగ్యులకు, వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఇప్పటికీ కూడా నిరంతరం జరుగుతున్నదని తెలిపారు. ఈ అవార్డు పట్ల రజిని ట్రస్ట్, రక్త బంధం ట్రస్టు, శ్రేయోభిలాషులు, అభిమానులు, వివిధ స్వచ్ఛంద సేవా సంస్థ సంస్థలు, అధికారులు అనధికారులు కలిపి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

స్వర్ణాంధ్రకు పది సూత్రాలు కచ్చితంగా అమలు చేయాలి

ప్రగతి నివేదికలు సిద్ధం చేయండి

జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

విశాలాంధ్ర పుట్టపర్తి: స్వర్ణాంధ్ర విజన్ 2047 సాకారానికి 10 సూత్రాలు... స్వర్ణాంధ్రకు మార్గదర్శకాలు. కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కోర్టు హాల్ నందు పేదరికం లేని సమాజం, ఉద్యోగ, ఉపాధి కల్పన, నైపుణ్యం-మానవ వనరుల అభివృద్ధి, నీటి భద్రత, ఫార్మర్ అగ్రిటెక్, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, ఇంధన వనరుల సమర్థ వినియోగం, నాణ్యమైన ఉత్పత్తులు, స్వచ్ఛాంధ్ర, డీప్ టెక్. పలు అంశాలపై, త్వరలో విజయవాడలో జరిగే జిల్లా కలెక్టర్ సదస్సుకు జిల్లాలోని వివిధ శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయం-అనుబంధరంగాల,పరిశ్రమల నుంచి వచ్చే ,సేవల ద్వారా ఆదాయాలు ఎలా సమకూర్చుకోవాలి, అందుకు సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గం స్థాయిలో విజన్ డాక్యుమెంట్ కార్యరూపం దాల్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో జరిగే పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో విస్తృతంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, జాబు మేళలలో విస్తృతంగా పరిశ్రమలు ప్రతినిధులు హాజరయ్యే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు, వివిధ పాఠశాలలలో నాడు నేడు పనులు పై సమీక్షించారు, బీసీ సంక్షేమ శాఖ అధికారులు బాధ్యతగా పనిచేయాలని హెచ్చరించారు. బిసి కార్పొరేషన్ ద్వారా సోమందేపల్లి, గోరంట్లలో కాపు కార్పొరేషన్ భవన స్థల సేకరణ పై చర్చించారు. నల్లచెరువు మండలంలో ఎస్ హెచ్ జిగ్రూపుల ఉద్యానవన ప్రాసెసింగ్ యూనిట్ పైలట్ ప్రాజెక్ట్ సమీక్షించారుకొత్తచెరువు, చిలమత్తూరు, పెనుకొండ ముదిగుబ్బ గ్రామాలకు అన్నా క్యాంటీన్ సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల హెచ్ఓ డీలు పాల్గొన్నారు.

లక్షల్లో దుర్వినియోగం

విశాలాంధ్ర - గుడిబండ : గుడిబండ మండల వ్యాప్తంగా 16 గ్రామ పంచాయతీలలో 2023-2024 ఆర్థిక సంవత్సరం గాను నిర్వహించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, పంచాయత్ రాజ్ శాఖ లో నిర్వహించిన అభివృద్ధి పనులపై మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక ప్రజా వేదిక మంగళవారం నిర్వహించారు. ఈ క్రమంలో మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పంచాయతీరాజ్ శాఖ లో 7 కోట్ల 22 లక్షల 33,256 రూపాయలకు గాను సామాజిక తనిఖీ నిర్వహించి 16 పంచాయతీలలో సామాజిక తనిఖీలో భాగంగా మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకంలో 1,31,464 అలాగే పంచాయతీరాజ్ లో 82,663 రూపాయలను అవినీతికి పాల్పడినట్లు ప్రజా వేదికలో తేల్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, ఎన్ ఆర్ జి ఎస్ అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శివశంకర్,ఏపీడి లక్ష్మీనారాయణ, ఏపీవో భార్గవి, ఈసి లక్ష్మీ నాయక్, ఎస్ఆర్పి చంద్రమోహన్, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకుల సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర, గోరంట్ల : ఢిల్లీలోని నేషనల్ ఎస్టి కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్ టి విభాగం ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ నిరూపం చాకోమాని మర్యాదపూర్వకంగా కలిసి ఆంధ్రప్రదేశ్ లోని వాల్మీకుల స్థితిగతులపై తీసుకెళ్లినట్లు వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ తెలిపారు, అలాగే ఆంధ్రప్రదేశ్ వాల్మీకులు రెండు రిజర్వేషన్లలో కొనసాగుతున్నామని, మైదాన ప్రాంతంలో బీసీలుగా ఏజెన్సీ ప్రాంతంలో ఐదు జిల్లాలలో ఎస్టీలుగా కొనసాగుతున్నామన్నారు. రాజకీయ పార్టీలు అసెంబ్లీ లో తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక పంపించాయని వాటి నివేదిక ఆధారంగా వాల్మీకులను ఎస్టీ జాబితాలోకి చేర్చాలని కోరడం జరిగిందన్నారు. అన్ని పరిశీలించి ఇది న్యాయమైన డిమాండ్ అని తప్పకుండా నావంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్, రాష్ట్ర సోషల్ మీడియా ఇన్చార్జ్ పామిడి గోపాల్,రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు ముదిగుబ్బ మురళి,రామ గిరి రాజేష్,ఢిల్లీలోని స్థానిక వాల్మీకులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడి మృతికి సంతాపం

విశాలాంధ్ర - గుడిబండ : మండలంలోని పూజారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త చింత చెట్టు ఎక్కి చింతపండు పీకుతుండగా ఆకస్మాత్తుగా కాలజారి కిందపడి మృతిచెందిన చంద్రప్పకు నివాళులర్పించి కుటుంబ సభ్యులను రాష్ట్ర తెదేపా కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి మనోధైర్యాన్ని నింపి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నూతన గృహ ప్రవేశానికి హాజరైన ధర్మవరపు మురళీ

విశాలాంధ్ర-రాప్తాడు : మండల కేంద్రానికి చెందిన గంజి చిట్టి రాముడు, గంజి సంజమ్మ నూతన గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే పరిటాల సునీత సోదరుడు, టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ హాజరయ్యారు. ఈసందర్భంగా మంగళవారం నూతన గృహంలో నిర్వహించిన ముత్యాలమ్మ పూజా కార్యక్రమంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శీనా, సర్పంచ్ సాకే తిరుపాలు, ఇతర నాయకులతో కలిసి పాల్గొన్నారు.

ఉగాది ఉత్సవాల గోడపత్రికలు విడుదల

విశాలాంధ్ర -గుంతకల్ : శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థాన కసాపురంలో ఈ నెల 30.03.2025 నుండి 01.04.2025 వరకు దేవస్థానం నందు మూడు రోజులు పాటు నిర్వహించే ఉగాది మహొత్సవములలో భాగంగా గుంతకల్ రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీనివాసులు సమక్షంలో గుంతకల్ మండలంలోని సోమవారం కసాపురం దేవస్థానం నందు వివిధ శాఖల అధికారులతో శ్రీ రామదూత నిలయం లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వివిధ శాఖాల అధికారులతో, ఉత్సవములకు మౌలిక సదుపాయాలు, భక్తులకు మెరుగైన సౌకర్యములు కల్పించి, ఉత్సవములు అత్యంత వైభవముగా నిర్వహించుటకు మీ యొక్క సహాయ సహకారాలు అందించవలసిందిగా ఆదేశించారు. అనంతరం ఉగాది వాల్ పోస్టర్లను గుంతకల్ ఆర్డీవో, ఆలయ ఈఓ, ఆలయ చైర్మన్, వివిధ శాఖల అధికారులు ఆవిష్కరించారు.

పెన్నాహోబిలం ఆలయ హుండీ లెక్కింపు

విశాలాంధ్ర-ఉరవకొండ : పెన్నాహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ హుండీని మంగళవారం జిల్లా దేవదాయ శాఖ అధికారి ఆదిశేషు నాయుడు పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణంలో లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి రమేష్ బాబు మాట్లాడుతూ 144 రోజులకు సంబంధించి భక్తులు నుంచి వచ్చిన ముడుపులు కానుకలు లెక్కించగా రూ,29,10,920 లక్షల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో గుంతకల్లు హనుమాన్ సేవా సమితి బళ్లారి వీరభద్ర సేవా సమితి సభ్యులుతో పాటు ఉరవకొండ పోలీస్ కెనరా బ్యాంక్ సిబ్బంది, మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నట్లు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణ క్యాబినెట్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

విశాలాంధ్ర -గుడిబండ : తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ మాట్లాడుతూ ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్టు ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి సుప్రీంకోర్టు తీర్పుకి లోబడి ఎస్సీ వర్గీకరణ పై రాజీవ్ రంజాన్ మిశ్రా ఇచ్చిన నివేదిక ఆధారంగా సోమవారం ఎస్సీ వర్గీకరణకు క్యాబినెట్ ఆమోదం తెలపడం చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు,నారా లోకేష్, ఎస్సీవర్గీకరణ జరగడానికి కర్త కర్మ క్రియ అయినటువంటి జాతీయ నాయకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ అదేవిధంగా ఆయన అడుగుజాడల్లో నడుస్తున్న మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు లకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన అన్నారు.

గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-బత్తలపల్లి : బత్తలపల్లిశాఖాగ్రంథాలయాన్ని కార్యదర్శి రమ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రంథాలయ పన్ను వసూలును వేగవంతం చేయాలని గ్రంథాలయ అధికారి బి.రాజేశ్వరికి సూచించారు.గ్రంథాలయ నిర్వహణ పట్ల కార్యదర్శి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, కొత్త పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సిబ్బందికిసూచించారు. ఈసందర్భంగా గ్రంథాలయ అధికారి బి.రాజేశ్వరి మాట్లాడుతూ కార్యదర్శి సూచనలను తప్పకుండా పాటిస్తామని, గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.